# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ ఆదివారం, 27 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 364 పేజీలు 08 వెల : 6/-




## సిద్ధాంతాల స్థానంలో

# ‘స్విగ్గీ పాలిటిక్స్’

- విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి
- తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం
- డెమోక్రసీ అవార్డు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెూటల్ తాజ్ కృష్ణలో ఇప్పాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ‘జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు’ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న ‘స్విగ్గీ పాలిటిక్స్’ తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా 8లో..

## రాజీనామా చేశారా? తీసుకున్నారా?

# దేశవ్యాప్తంగా చర్చ?

- ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ రాజస్థాన్ రైతుబిడ్డ.. రాజ్యాంగ స్తంభం అధిరోహణ
- సుప్రీం కోర్ట్ న్యాయవాధిక రాణించి రాజకీయ రంగ ప్రవేశం
- బిజెపి జాట్ వ్యూహానికి ప్రతిఫలంగా భారత రాష్ట్రపతి పదవి అలంకరణ
- పశ్చిమబెంగాల్ గవర్నర్ గా..దీదీ రాజకీయానికి వణుకు పుట్టించిన కౌంటర్ గవర్నర్
- రాజ్యాంగ సంక్షోభం సమయాల్లో మోదీ విదేశీ యానం.. ధనకాడ ఇంట్లో తాళం
- మోడీ/ షా వ్యూహానికి భయపడి పోయి ఉపరాష్ట్ర పదవికి రాజీనామా
- రాజీనామా వెనుక సంశయాస్పద ప్రశ్నలు..
- ఆయన మౌనం పై జాతీయ మీడియాలో ప్రశ్నల పరంపర
- ఉపరాష్ట్రపతి పదవి రాజీనామా దృష్టి మళ్లించే వ్యూహం బిహార్‌లో ఎస్ఐఆర్ ఎలక్షన్ విధానం
- బీహార్ ఎన్నికల దృష్ట్యా ధనఖడ్ ఉదంతాన్ని మర్చిపోయేందుకు.. సామాజిక బలం పెంచుకోవడానికేనా??
- రాజీనామా చేసి జాతిని ఆశ్చర్యపరిచిన ఉప రాష్ట్రపతి భవిష్యత్తులో భారత జాతి ముందు పెదవి విప్పి వాస్తవాలు తెలిపేనా??



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

జూలై 21 2025 భారత రాజ్యాంగ చరిత్రలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించిన క్షణం దేశం ఊహించలేక పోయింది. ఆయన మౌనాన్ని ఆశ్చర్యపరిచింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ధనఖడ్ ఉదంతం దేశం ఊహించ లేకపోయింది. ఆయన వ్యవహరిస్తున్న మౌనంపై, ఆయన రాష్ట్రపతికి సమర్పించిన రాజీనామా వెనుక సంశయాస్పద ప్రశ్నలపై జాతీయ మీడియాలో పలు ప్రశ్నల పరంపర నేటికీ కొనసాగుతున్నది. ఆ పార్టీలో ప్రతిష్టాత్మక ఉన్నత పదవులు.. పగటిపూట భద్రత.. రాత్రి పూట నేతలు కనే కలలో నిరాదరణ, అభద్రత వెంటాడుతున్నట్లు ఈ ఉదంతా రుజువుచేస్తుంది. జగదీప్ ధనఖడ్ రాజస్థాన్ రాష్ట్రంలోని ఝున్ ఝున్ జిల్లా చిరు గ్రామం లోని రైతు కుటుంబంలో 18 జూన్ 1951 లో జన్మించాడు. ఢిల్లీలోని ప్రిన్స్ కళాశాలలో డిగ్రీ పొంది ఢిల్లీలోని విశ్వవిద్యాలయంలో లా డిగ్రీని పొందారు. న్యాయవాదిగా అంచెలంచెలుగా ఎదిగి 1989 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. జనతా పార్టీ నుండి ఝున్ ఝున్ పార్లమెంట్ నియోజకవర్గ నుండి ఎంపీగా విజయం సాధించి కేంద్ర మంత్రివర్గంలో పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. ఇంద్ర గాంధీ హయంలో అధికార ప్రభుత్వాన్ని విమర్శిస్తూ 1990లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరి అశోక్ గెహ్లాట్ శిబిరంలో కొనసాగారు. తదనంతరం లో బిజెపిలో చేరారు, కేంద్ర మంత్రిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్గా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వ విధానాలను బహిరంగంగా వ్యతిరేకిస్తూ నిర్వహించిన పోరాటం ఆయనను జాతీయ రాజకీయాలలో గుర్తింపు

మిగతా 8లో..

# బిఆర్ఎస్‌ను విలీనం చేస్తామనలేదా?

ఆంధ్రప్రదేశ్ ఎంపీ సీఎం రమేష్



**అమరావతి :** తెలంగాణలో రిత్వి క్ కంపెనీకి రూ.1660 కోట్ల కాంట్రాక్ట్ వర్కుల కు సంబంధించి తనపై ఆ రోపణ చేయడం మూరత్వం అని బిజెపి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ తనపై చేసిన ఆరోపణలను అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఖండించారు. శనివారం అనకాపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సిఎం రేవంత్ రెడ్డి తో కుమ్మక్కై తాను కాంట్రాక్ట్ పొందాననేది అ వాస్తవమని స్పష్టం చేశారు. అసలు ఆ కంపెనీకి తనకు సంబంధం లేదన్నారు. ఆంధ్రాలో జగన్మోహన్ రెడ్డికి చెల్లెలితో పోరు ఉన్నట్టే తెలంగాణలో కెటిఆర్‌కు కూడా చెల్లెలి పోరుతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో ఎల్ అండ్ టీ, రిత్విక్ కంపెనీలకు వర్క్ కాంట్రాక్ట్ వచ్చి మూడు నెలల అయిందని, ప్రభుత్వం ఏదైనా కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు ఎటువంటి నియమ నిబంధనలు పాటిస్తారో పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన నీకు తెలియదా అని ప్రశ్నించారు. నాలుగు నెలల క్రితం ఢిల్లీలో తన ఇంటికి వచ్చిన కెటిఆర్ ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలన్నారు. మీ ప్రభుత్వంలో చేసిన అవినీతి బయటకు రాకుండా, కవితను వదిలేయడానికి ఏర్పాట్లు చేస్తే బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని కలపడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారా? లేదా? స్పష్టం చేయాలన్నారు. తాను తమ పార్టీ పెద్దలతో చర్చించి, మీది అవినీతి పార్టీ అని తెలంగాణలో మీ పని అయిపోయిందని , మీతో తమకు పని లేదని చెప్పడం వల్లే ఇలాంటి ఆరోపణ చేస్తున్నారన్నారు. టిడిపితో పొత్తు పెట్టుకున్నప్పుడు 300 ఓట్ల మెజారిటీతో నువ్వు ఎలా ఎమ్మెల్యేగా గెలిచావో నన్ను చెప్పమం టావా? అని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరావు లాంటి నాయకుడిని మీ పార్టీ ఎందుకు వదిలేసుకుందని అడిగితే తమ పార్టీకి కమ్మ కులస్థులు అవసరం లేదని, రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత తమ పార్టీలో రెడ్లు కూడా రేవంత్ వెనకాల వెళ్లిపోయారని, ప్రస్తుతం ఏపీలో జగన్మోహన్ రెడ్డితోనే కలిసి ప్రయాణం చేస్తున్నామని మీరు నాతో చెప్పారా లేదా? అని గుర్తు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి, టిడిపి పొత్తుతో పని చేస్తాయని అప్పుడు టిఆర్ఎస్ పుట్టగతులు ఉండవని తెలిసే ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.




# చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బనకచర్ల పేరుతో గోదావరి జలాలను తెలంగాణకు శాశ్వతంగా దూ రం చేసే కుట్రను చంద్రబాబు, రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణ జల హక్కులకు పిండం పెట్టే ఆ కుట్రను ఆపడానికి కెసిఆర్ ఉన్నాడన్న సం గతిని చంద్రబాబు మర్చిపోవద్దని హెచ్చరించారు. మల్లాపూర్‌లోని విఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం(బిఆర్ఎస్వి) రాష్ట్ర స్థాయి సదస్సులో కెటిఆర్, మాజీ మంత్రులు, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి తదితరలు హాజరై బనకచర్లతో తెలంగాణ రాష్ట్రానికి జరిగే నష్టాన్ని వివరించా రు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ జలాలు మనకు కాకుండా చేసే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గద్ద పాత్రను పోషిస్తుందని విమర్శించారు. సముద్రంలో కలిసే 3000 టిఎంసిల గో దావరి మిగులు జలాల్లో 950 టిఎంసిలను దామాషా ప్రకారం తెలంగాణకు కేటాయించిన తర్వాత ఎపిలో ఏ ప్రాజెక్టు కట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని తెలిపారు. అలాగే 1486 టిఎంసిల గోదావరి నికరజలాల్లో 968 టిఎంసిలను తెలంగాణకు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ గొంతు కోస్తుంటే చూస్తూ ఊరుకోవడానికి బిఆర్ఎస్ సిద్ధంగా లేదని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాక అయిన బిఆర్ఎస్‌ను లేకుండా చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లు మాట్లాడడానికి కూడా భయపడ్డ తెలంగాణ వ్యతిరేకులు రేవంత్ రెడ్డి సిఎం కాగానే విర్రవీగుతూ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొహబ్బత్ కా దుకాణ్ అంటూ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణలో రేవంత్ రెడ్డి సాగిస్తున్న విధ్వంసక పాలన కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణలోని ప్రతీ వర్గాన్ని మోసం చేసిన కాంగ్రెస్ అరాచకాలపై బిఆర్ఎస్ పోరాడితేనే మూసీ ప్రక్షాళన, లగచర్ల, కంచె గచ్చిబౌలి అక్రమాలు ఆగాయని తెలిపారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థఘోరంగా తయారైందని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న రేవంత్ రెడ్డి కట్టుబానిసలైన పోలీసు అధికారుల పేర్లు రాసుకుని అధికారంలోకి వచ్చాక మిత్తీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## సమస్యల వలయంలో

# తహాశీల్దార్ కార్యాలయం




2లో..



7లో..

# అధికారులు తప్పు చేస్తే

# చర్యలు తప్పవు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
27-07-2025


## గాంధారి రేంజ్‌లో ఘనంగా వన మహోత్సవం

### ముఖ్యఅతిథిగా ఎఫ్‌డిఓ సునీత

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి






గాంధారి మండలంలోని పొతంగల్ సెక్షన్ పరిధిలోని రాంపూర్ గడ్డ బీట్ లో శనివారం వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారని ఎఫ్.ఆర్.ఓ. హేమచందన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సునీత, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వానలో వనం, వనంలో మనం" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు కూడా పాల్గొని మొక్కలు నాటారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీ ఖాన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు సునీత, సుల్తానా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జోయల్‌తో పాటు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధారిలో వండ్రికల్ వాగు ఉధృతి

### గుర్జల్, వండ్రికల్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం!

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గత రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గాంధారి మండలంలోని వండ్రికల్ వాగు ప్రమాదకరంగా పొంగిపొర్లుతోంది. దీంతో గుర్జల్, వండ్రికల్ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ మార్గమే గాంధారి మండల కేంద్రానికి వెళ్ళడానికి ఏకైక మార్గం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనులపై వెళ్ళాల్సిన వారు సైతం వాగు దాటలేక గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న ఈ పరిస్థితిపై అధికారులు తక్షణమే స్పందించి, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## లాబానా సమాజ్ రిజర్వేషన్ల కోసం 'చలో ఢిల్లీ' యాత్ర ప్రారంభం

### లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




రిజర్వేషన్ల సాధన కోసం "లాబానా సమాజ్' ఢిల్లీకి "చలో ఢిల్లీ, చలో పార్లమెంట్" నినాదంతో బయలుదేరడం జరిగిందని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ యాత్ర తెలంగాణలోని గాంధారి మండల కేంద్రం నుండి శనివారం లాబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ యాత్రకు ఎంపీ సురేష్ షెట్కార్, ఎంపీ అరవింద్ ధర్మపురిల సహకారంతో అనుమతి లభించిందని ఆయన తెలిపారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్, పైడి ఎల్లారెడ్డిల మద్దతుతో, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి తమ విన్నపాలను తెలియజేయడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ యాత్రలో మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, నర్సింగ్ ప్రెసిడెంట్, మండల్ లాబానా యూత్, ముఖ్య నాయకులు, అలాగే గాంధారి, లింగంపేట్, బాన్సువాడ, వర్ని సహా తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి తండాలకు సంబంధించిన నాయకులు పాల్గొంటున్నారు ఆయన తెలిపారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

27న బాన్స్వాడ పట్టణంలో జరగాల్సిన మాలల ఆత్మీయ సమ్మేళనంను భారీ వర్షాలు కారణంగా వాయిదా వేస్తున్నాము. కార్యక్రమం కోసం తదుపరి తేదిని త్వరలో తెలియచేస్తామని, కార్యక్రమ నిర్వాహకులు మాల సంఘం తెలంగాణ వ్యవస్థపాకులు అయ్యాల సంతోష్, మాల సంఘం డివిజన్ అధ్యక్షులు మిర్జాపురం సాయన్న లు శనివారం తెలిపారు. అందుకని మాలసంఘనాయకులుగమనించగలరు. ఈ కార్యక్రమంలో భూమేష్, రాములు, సైదయ్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో తహశీల్దార్ కార్యాలయం

- పై కప్పు నుండి లీక్ అవుతున్న వర్షపు నీరు
- ఇబ్బందుల్లోనే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వర్షాకాలం ఇబ్బందులు తహశీల్దార్ కార్యాలయాన్ని సైతం వదలడం లేదు. గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తహశీల్దార్ కార్యాలయం పైకప్పు లీకేజీ నుండి వర్షం నీరు కార్యాలయంలోకి వస్తుంది. దీంతో సిబ్బంది ఇబ్బందులు పడుతూనే తమ విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అక్కడక్కడ పైకప్పు బీటలు వాడి ఉండటంతో ఎక్కడ పెచ్చులూడి మీద పడతాయనే భయంతో కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు పలు సమస్యలతో కార్యాలయ సిబ్బంది, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

### పెచ్చులూడుతున్న పైకప్పు.. లీక్ అవుతున్న వర్షపు నీరు..

తహశీల్దార్ కార్యాలయం పైకప్పు పెచ్చులూడుతూ ఎక్కడ మీద పడుతుందన్న పరిస్థితి నెలకొన్నగా, వర్షాకాలం వర్షపు నీరు లీక్ అవుతుంది. దీంతో విలువైన పత్రాలు, రికార్డులు వర్షార్పణం అవుతాయన్న భయాందోళన కార్యాలయ సిబ్బందితోపాటు ప్రజల్లో నెలకొంది. అదేవిధంగా లక్షల రూపాయలు విలువచేసే కంప్యూటర్లు, కంప్యూటర్ సామాగ్రి సైతం చెడిపోయే అవకాశం ఉండటంతో ప్రజల సౌకర్యార్థం కార్యాలయ సిబ్బంది తమ సొంత ఖర్చులతో కొంత మేర తాత్కాలిక మరమ్మతులు నిర్వహించుకొని, ఒక్క వైపు వర్షపు నీరు కురుస్తున్న వాటి మధ్యలోనే విధులు నిర్వహిస్తున్నారు. మండల తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం ప్రారంభమైన ఆసమయంలో కొన్ని సంవత్సరాలు ఆనాటి యంత్రాంగం నిర్లక్ష్యం మూలంగా పనులు పూర్తికాకుండానే అసంపూర్తిగా ఉండటంతో, ఆ సమయంలో పలు వార్త పత్రికలు, రాజకీయ పార్టీలు తహశీల్దార్ కార్యాలయం ప్రారంభించాలని పోరాటాలు నిర్వహించారు. చివరికి సుమారు 2012 సంవత్సరంలో కార్యాలయం ప్రారంభించగా, ప్రారంభమైన కనీసం 15 సంవత్సరాలు గడవకముందే కార్యాలయంలో పైకప్పు పెచ్చులు ఉండటం, వర్షపు నీరు లీక్ కావడం గమనార్హం. ప్రజల ఆస్తుల పరిరక్షణకు, ప్రజల సౌకర్యార్థం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవ తీసుకొని, తహశీల్దార్ కార్యాలయానికి మరమ్మతులు నిర్వహించాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### సమస్యలతో సతమతం...




నిత్యం వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల, ప్రజా సంఘాల నేతలు, మండల ప్రజలు నిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు నిర్వహిస్తారు. కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కార్యాలయానికి వచ్చే కార్యాలయ సిబ్బందితోపాటు ప్రజల సౌకర్యార్థం కనీస వసతులు, పార్కింగ్ లేకపోవడంతో సిబ్బంది వాహనాలతో పాటు ప్రజల వాహనాలు సైతం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నాయి. తహశీల్దార్ కార్యాలయంతో పాటు చుట్టుపక్కల పలు ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు సైతం ఉండటంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు. ప్రాంతానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీపాన ఎక్కడ పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళా సాధికారత గురించి ఉపన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు ఈ విధంగా ఆలోచించకపోవడం శోచనీయమని పలువురు పెదవి విరుస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం సమీపాన పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసినట్లే కార్యాలయానికి వచ్చే వారితో పాటు ప్రజలకు, మహిళలకు సౌలభ్యంగా ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.

### స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ స్పందించేనా...!

చెన్నూరు నియోజకవర్గంలో మందమర్రికి చాలా ప్రాముఖ్యత కలదు. చెన్నూరు నుండి గెలిచే అభ్యర్థి గెలుపు ఓటములను దాదాపు మందమర్రి పట్టణం, మండలమే నిర్ణయిస్తుంది. ఇటువంటి ప్రాముఖ్యత గల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం పాలకుల వైఫల్యంగా చెప్పుకోవచ్చును. ప్రజలు కష్టాలు తీరుతాయని ప్రభుత్వ కార్యాలయానికి వస్తే, ఆ కార్యాలయాల్లోనే సమస్యలు తిష్ట వేయడం పై ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. రాష్ట్ర మంత్రిగా ప్రజల మౌలిక వసతులు కల్పిస్తామని పదేపదే చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఇప్పటికైనా స్పందించి, ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.





## పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి : తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, అదే విధంగా దేశంలోని తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ లకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టడం లేదో బీసీ సమాజానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని, దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని రాజ్యాంగం చెబుతుంటే అగ్రకులాలు బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి శాఖపురి భీమ్సేన్, నాయకులు అంకం సతీష్, నాగరాజు లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కళాశాల, బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందించాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థినుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సరైన మార్గ నిర్దేశం చేసి, వారిలో మనోధైర్యాన్ని కల్పించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న నీటి సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి చందన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
27-07-2025


### పోటాయిపల్లి గ్రామ యువ శాస్త్రవేత్తకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఘన సత్కారం

# కెమిస్ట్రీలో సూర్యంకు డాక్టరేట్

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్/కామారెడ్డి

ఉమ్మడి నిజా2మాబాద్ జిల్లా ప్రస్తుతం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన నీరడి సూర్యం,కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొత్త లక్ష్మారెడ్డి, పర్యవేక్షణలో "సింథసిస్, క్యారెక్టరైజేషన్, ఆప్టికల్, మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఫోటోక్యాటెలిటిక్ అండ్ బయలాజికల్ యాక్టివిటీ ఆఫ్ మాంగనీస్, ఎటర్బియం, యట్రియం, నియోడైమియం అండ్ డిస్ప్రోసియమ్ డోప్డ్ కోబాల్ట్ నానోఫెర్రైట్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయన పరిశోధన పత్రాలు వివిధ జాతీయ అంతర్జాతీయ స్థాయి జర్నల్లలో ప్రచురించబడ్డాయి. ఆయన చేసిన పరిశోధలను పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు సూర్యంకు పీహెచ్డీ డాక్టరేట్ పట్టా ప్రకటిస్తూ మీడియా ప్రకటన విడుదల చేశారు. ఆయన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) జాతీయ అర్హత పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు, మిత్రులు, సహచర పరిశోధకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆయన్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా, నీరడి సూర్యం మాట్లాడుతూ "ఎక్కడో మారుమూల గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి నేడు వందేళ్ల ఘనమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకోవడం ఆనందం వ్యక్తం చేశాడు. డాక్టరేట్ పట్టా పొందడం కోసం ఆయన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, వెన్నుదన్నుగా నిలబడ్డ పరిశోధన పర్యవేక్షకుడు డా. లక్ష్మారెడ్డికి, కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొ.మనోహర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ. రామచందర్, అధ్యాపకులు ప్రొ. మురళీధర్ రెడ్డి, ప్రొ.విజయ్ కుమార్, ప్రొ. దేవదాస్, మిత్రులు సహ పరిశోధకులకు కృతజ్ఞతలు తెలిపాడు.



## కొత్తపల్లి వార సంతలో వసతులు కరువు

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్

టైమ్స్ ఆఫ్ వార్త , మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శనివారం నిర్వహించూ వార సంతలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫల మవుతున్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొండ బానేష్ శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ వారసంతకు జిల్లా నుండే కాకుండా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి సైతం వేలాది మంది వచ్చి పోతుంటారని, సంతలో షెడ్లు, గద్దెలు, నిర్మించకపోవడంతో ప్రతి శనివారం నేలపైనే వ్యాపారం సాగిస్తున్నారన్నారు. వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు సంత ప్రాంతమంతా బురద మాయంగా మారి కొనుగోలుదారులు, వ్యాపారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉన్నదని తెలిపారు. అదేవిధంగా మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించి, వాడకంలో ఉంచాలన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## బోర్లం బసవేశ్వర ఆలయంలో శ్రావణ మాస పూజలు ఘనంగా ప్రారంభం

### మఠాధిపతి సోమలింగ శివాచార్య స్వామీజీ సమక్షంలో ఆలయ కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని బోర్లం గ్రామంలో ఉన్న శ్రీ ఆది బసవేశ్వర ఆలయం లో శ్రావణ మాసం తొలి శనివారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మఠాధిపతి శ్రీశ్రీశ్రీ సోమలింగ శివాచార్య స్వామీజీ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి స్వయంగా ఆలయంలో అభిషేకం, అర్చనలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం స్వామీజీని ఘనంగా శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామం ఎప్పుడూ పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ ప్రత్యేక హోమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, శ్రీధర్ పూజారి, గురులింగ పూజారి మంజునాథ్, ప్రశాంత్ రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలపై నోడల్ అధికారి షేక్ సలాం పర్యటన

### విద్యా ప్రమాణాల మెరుగుదలకు కీలక సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను నోడల్ అధికారి షేక్ సలాం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశమై విద్యా ప్రమాణాలు, అడ్మిషన్ల పురోగతి, మౌలిక వసతుల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేస్తూ, అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీప ప్రాంతాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించి, ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. "విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరిగేలా చూడాలి. టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్ వినియోగంతో పాటు అవసరమైనప్పుడు డిజిటల్ పాఠనాల ద్వారా కూడా బోధన అందించాలి" అని స్పష్టం చేశారు. బోధనలో లోపాలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కళాశాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, కళాశాల వాతావరణాన్ని మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఆలస్యం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే త్వరలో పేరెంట్స్–టీచర్ మీటింగ్ నిర్వహించి తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకొని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ముందుకు సాగాలని సూచించారు. "ప్రభుత్వ కళాశాలలు సామాన్యుల ఆశ. విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరం కలిసి పనిచేద్దాం" అంటూ అధికారి షేక్ సలాం పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లపై తూప్తి ప్రసాద్ ఫైర్

### అనర్హులకు ఇచ్చిన ఇండ్లను వెంటనే రద్దు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తూప్తి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు అందాల్సిన ఇండ్లు అనర్హులకు కేటాయించడం దారుణమన్నారు. ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేవలం కొంతమంది నేతల అనుచరులకు కట్టబెట్టారని విమర్శించారు. ఒకరికి మూడుసార్లు స్థలాలు వచ్చి, ఇంటి పక్కనే మరో ఇంటిని పొందిన వారు కూడా ఉన్నారని ఆరోపించారు. నిజమైన పేదలకు ఇండ్లు అందకుండా, బెనామీలకు కేటాయించడాన్ని తక్షణమే సవరించాలన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం సానుకూల పరిణామమని పేర్కొన్న ఆయన, బాన్సువాడ నుంచే విచారణ ప్రారంభించాలి, అవినీతి చేసిన అధికారులే కాదు, సంబంధిత నేతలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనర్హుల నుంచి ఇండ్లు రద్దు చేసి అర్హులైన బీపీఎల్ కుటుంబాలకు హక్కులైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి అని తూప్తి ప్రసాద్ స్పష్టం చేశారు.

## చికిత్సతో క్షయ వ్యాధి నియంత్రణ : ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాపాక రమేష్

### మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్షయవ్యాధి అనేది ఒక తీవ్రమైన వ్యాధి అని చికిత్సతో దానిని నయం చేయవచ్చునని, ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడంతో వ్యాధిని నియంత్రించవచ్చునని ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాపాక రమేష్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేదారం సబ్ కేంద్రం పరిధిలో డాక్టర్ రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ రమేష్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు మాట్లాడుతూ, క్షయ వ్యాధి నివారణకై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణకై తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమని తెలిపారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి, చికిత్స ప్రారంభించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. తుంపర్లతో ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు.



అదేవిధంగా ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనంలో తీసుకెళ్లి, పరీక్షల అనంతరం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి లు డాక్టర్ విష్ణుతేజ, డాక్టర్ భవాని, అభిజ్ఞ, ఎన్విహెచ్చిపి జిల్లా ఇంచార్జ్ మధుబాబు, సూపర్వైజర్ విజయ, టీబీ సూపర్వైజర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్, ఏఎన్ఎం లు సంధ్యారాణి, యు పద్మ, కవిత, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, అలేఖ్య, రేష్మ, ఆర్బిఎస్కే సిబ్బంది డాక్టర్ పద్మశ్రీ, అజయ్, ఆశా లు శంకరమ్మ, పద్మ, దేవిక, శారద, రాధిక లు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలకు ప్రతిబింబం కార్గిల్ దివస్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సైనికుల త్యాగాలకు ప్రతిబింబం కార్గిల్ దివస్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కార్గిల్ దివస్ సైనికుల త్యాగాలకు ప్రతిబింబమని, కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి, మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి, దేశ సేవలో ఉన్నారని ఆర్మీ కేవలం కొనియాడారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.





## మైనర్ బాలిక జ్యోతిని మోసం చేసిన నర్ర సాయిలుకు కఠిన శిక్ష విధించాలి

### దళిత సంఘాల ఆగ్రహం-న్యాయం కోసం దీక్షల హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బంగారు మైసయ్యా (అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు), ఎన్. సాయిలు (రాష్ట్ర కార్యదర్శి) మాట్లాడుతూ బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతి అనే మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన నర్ర సాయిలు మోసం చేసి అన్యాయంగా వదిలేశాడని ఆరోపించారు. జ్యోతికి ప్రేమ పేరుతో మోసపూరితంగా పెళ్లి చేసి, తరువాత ఒక కొడుకు ఉన్నప్పటికీ ఆమెను వీధికి వదిలేసిన అమానుష చర్యకు నర్ర సాయిలు పాల్పడ్డాడని విమర్శించారు. మానవత్వానికి మచ్చలేకుండా, అమాయక తల్లిదండ్రులను మభ్యపెట్టి జరిపిన ఈ మోసం వల్ల బాలిక భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడ్డదన్నారు. "జ్యోతికి, ఆమె కుమారుడికి న్యాయం జరగాలి. నర్ర సాయిలు కఠినంగా శిక్షించబడాలి" అని డిమాండ్ చేశారు. లేకపోతే అతని ఇంటి ముందు టెంటు వేసుకుని నిరసన దీక్షలు చేపడతామని, అన్నీ రాజ్యాంగబద్ధ మార్గాల్లో ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు బిచ్కుంద ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షుడు మన్నే చిన్న సాయిలు, కొత్తబాద్ సర్పంచ్ సాయిలు, బీర్కూర్ మాల సంఘం నాయకులు సంగేమ్ బాబయ్యా, కోరిమె బాలు, సంగేమ్ విశాల్, గైని సాయిలు, పిడుగు సాయిలు, మేడే గంగారాం, మెంటే మధు, శంకర్, నల్లజెరు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి తండాలో రేషన్ కార్డుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

పెద్ద కొడప్‌గల్ మండలంలోని కాటేపల్లి తండాలో శనివారం నాడు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని, అర్హులైన 34 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. అలాగే, 36 పాత రేషన్ కార్డుల్లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మల్లప్ప పటేల్ మాట్లాడుతూ, "రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ. అర్హత ఉండి కార్డులు రాని వారు లేదా పేర్లు చేర్చబడని వారు చింతించవద్దు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి" అని సూచించారు. తన ప్రసంగంలో ఆయన గత పాలనపై విమర్శలు చేస్తూ, గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హాయంలో ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా జారీ చేయలేదని, చాలా మంది పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ కాలంలో అన్యాయంగా అనేక రేషన్ కార్డులను రద్దు చేయడమే కాదు, ఉన్న కార్డుల్లో ఒక్క కొత్త సభ్యుని పేరు కూడా చేర్చలేకపోయారు" అని మండిపడ్డారు. ప్రస్తుతం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పేదల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు, విద్యా సౌకర్యాలు వంటి పలు రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడప్‌గల్ సింగిల్ విండో చైర్మన్ గోకన్ గంగాగౌడ్, శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు చౌటకురి శంకర్, కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్, భార్యా నాయక్, గురుదాస్, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.






since 2007

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com




# విద్యార్థులు చదువులో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు

**తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి గౌస్ పాషా**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)




విద్యార్థుల పాఠశాలలో కష్టపడి చదివి, ఉన్నతమైన ఉద్యోగాలు పొందినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తుంగతుర్తి జూనియర్ కోర్టు జడ్జి గౌస్ .పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాంశాల కళాశాలలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల ,కళాశాలలో క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొందినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు నూతన చట్టాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేసుకున్నట్లయితే అది నేరమని, 18 సంవత్సరాల ఉండకుండా పాఠశాలకు వెళ్లకుండా, కూలి పనులు చేయించినట్లైతే బాల కార్మికుల నేరం కింద పరిగణిం పబడతారని, బాలికల వేధించినట్లయితే ఫోక్ చట్టం, బాలికలకు ఆస్తి హక్కు, పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల కళాశాలలో టీచర్స్ తో గాని ,ఇతర వ్యక్తులతో గాని ఎటువంటి సమస్యలు ఉన్న తనకు ఫిర్యాదు చేసినట్లయితే ,చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు చదివే ముఖ్యం, ఉద్యోగాలు అంతిమ లక్ష్యంగా భావించి, కష్టపడి చదివి తల్లిదండ్రుల కోరిక నెరవేర్చాలని కోరారు. సెల్ ఫోన్ పాజిటివ్గా ఉపయోగించుకొని, తను జడ్జి ఉద్యోగం పొందినట్లు విద్యార్థులకు గుర్తింపు చేశారు. అనంతరం విద్యార్థులతో మమేకమై తన సొంత ఖర్చుతో పండ్లు బిస్కెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, మండల విద్యాధికారి బోయిన లింగయ్య, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనేపర్తి జ్ఞాన సుందర్. కారంగుల వెంకటేశ్వర్లు, తాళ్ల పెల్లి సత్యనారాయణ, జిలకర చంద్రమౌళి, రాజారాం నాయక్ ,సతీష్ నాయక్, వంశి గౌడ్, అనిల్, సునీల్, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బహుజన అలైబలై సభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డిలో ఆదివారం జరగనున్న బహుజన అలైబలై సభను విజయవంతం చేయాలని కోరుతూ బీర్కూర్ మండలంలోని గ్రామస్తులతో అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ నేతలు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎన్. నరసింహులు, డివిజన్ అధ్యక్షుడు బిచ్కుంద ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు, కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, బీర్కూర్ అంబేద్కర్ సంఘం నాయకులు కోరిమే రఘు, కిరణ్, బాలరాజు తదితరులు పాల్గొని సభ గురించి వివరించారు. “బహుజనుల అస్తిత్వం, హక్కుల పరిరక్షణకు ఈ సభ మైలురాయిలా నిలవబోతోంది. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలి. మన బలం, మన ఐక్యతను ప్రభుత్వానికి చాటిచెప్పే అవకాశం ఇది” అని నాయకులు పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం బహుజనులు కలిసికట్టుగా నిలవాల్సిన సమయం ఇదే అంటూ వారు ప్రజలను ఆకట్టుకున్నారు. సభ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పాల్గొనాలన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అలేబలై బహిరంగ సభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి లో నేడు జరిగే రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలైబలై సభను జయప్రదం చేయగలరని బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ప్రతినిధులు కోరారు . ఈ సందర్భంగా శనివారం నాడు బాన్సువాడలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, మాజీ మార్కెట్ కమిటీ బాన్సువాడ చైర్మన్ నర్సింలు, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, ఇబ్రహీంపేట్ అధ్యక్షులు శివయ్య, కోనాపూర్ అధ్యక్షులు బేగరి పాపయ్య లు మాట్లాడుతూ బాన్సువాడ డివిజన్లోని అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు సంఘ సభ్యులందరికీ కోరారు . కామారెడ్డి లో జరిగే అలైబలై సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య లు వస్తున్నటువంటి ఈ సభను భారీఎత్తునవిజయవంతం చేయగలరని కోరారు.

## గాంధారిలో బంజారా నాయకులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




గాంధారి మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర లాభన్ సమాజ్ అధ్యక్షులు బస్సి తాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో కామారెడ్డి బంజార లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, గాంధారి మండలం లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బాధవత్ పరశురాం, మాజీ సర్పంచ్ ప్రేమ్, దేవి సింగ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లాభన్ అధ్యక్షులు బస్సి తాన్ సింగ్ నాయక్, మాజీ ఎంపీపీ దశరత్ నాయక్, మాజీ సర్పంచ్ దర్బార్, మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, కిరణం దర్బార్, రబ్బ రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాంధారిలో లంబాడా హక్కుల పోరాట సమితి భారీ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్లో నేడు లంబడా హక్కుల పోరాట సమితి (LHPS) ఆధ్వర్యంలో భారీ గిరిజన సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి LHPS రాష్ట్ర అధ్యక్షుడు బేల్యా నాయక్ నేతృత్వం వహించనున్నారు. రాష్ట్ర కాయతి లాబానా అధ్యక్షుడు బస్సి తాన్ సింగ్ నాయక్ ఆదేశాల మేరకు ఈ సభ ఏర్పాటైంది. జిల్లా గిరిజన నాయకుడు ప్రేమ్ సింగ్, మండల %నూూూ% అధ్యక్షుడు పరుశురాం నాయక్ ఈ సభకు అధ్యక్షత వహిస్తారు. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, డిప్యూటీ స్పీకర్ రాంచంద్ర నాయక్, స్థానిక ఎమ్మెల్యే మాదన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పోడు భూముల పత్రాలు, ఇంకా పట్టాలు రాని గిరిజనలకు గుర్తింపు, గిరిజన అభివృద్ధి సంస్థల సాయం, రుణాల పొందుటకు మార్గదర్శకాలు, అలాగే ఎస్టీ కార్పొరేషన్ బిల్లు వంటి అంశాలపై చర్చ జరగనుంది. “ప్రతి లంబడా, లాబానా, నాయక్, కారోబార్, డావ్, యువకులు –పార్టీకి అతీతంగా – ఈ సమావేశానికి హాజరై తమ హక్కుల కోసం గళం వినిపించాలి” అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జిల్లా లాబానా అధ్యక్షుడు బంతి లాల్, మండల లాబానా యువజన అధ్యక్షుడు బస్సి నర్సింగ్ మాట్లాడుతూ, గిరిజన ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని, ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. హాజరైన వారందరికీ భోజన సదుపాయాలు కల్పించబడినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## పెద్ద మల్లారెడ్డిలో జిల్లా పరిషత్ పాఠశాలలో విజయ్ దివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్




బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం,కార్గిల్ విజయ్ దివాస్, నిర్వహించారు. దేశం కోసం అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. పాఠశాల హెడ్మాస్టర్ ప్రసన్న దేవి, ఎన్, సి,సి ఆఫీసర్ అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా అందరు కూడా అప్రమత్తంగా ఉండగలరు .ఎవరు పాడుబడిన ఇండ్లలో, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు . వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో వారు గ్రామపంచాయతీ సిబ్బందికి నేరుగా సమాచారం ఇస్తే అటువంటి వారికి ప్రభుత్వ భవనాలలో పునరావాసం కల్పించబడుతుంది .మరియు అందరు కూడా ఈ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎవరు కూడా పిల్లలను బయటకు పంపరాదు. ఎప్పుడు ఎలాంటి పరిస్థితి వస్తుందో ముందుగా అంచనా వేయలేం .కావున గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడమైనది .ముఖ్యంగా చెట్ల కింద ,కరెంటు స్తంభాల కింద ,లూస్ వైర్ లైన్ ల కింద పిల్లలు ,పెద్దలు ఎవరు కూడా ఉండకుండా జాగ్రత్త పడండి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి తెలిపారు.

## చలో కామారెడ్డి జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



మత్స్యకార కార్మిక సంఘం జులై 28 సోమవారం చలో కామారెడ్డి సభను జయప్రదం చేయా లని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగారం ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల మత్స్యకార కార్మిక సభ్యులు తరలిరావాలని గాంధారి మండల అధ్యక్షులు రఘుపతి నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులకు సహజంగా మరణించిన 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మట్టి ఖర్చులకు తక్షణ ఆర్థిక సహాయం లక్ష రూపాయలు ఇవ్వాలని తెలిపారు. మత్స్యకారులందరికీ 50 ఏండ్లకే ప్రతి నెల 5000 రూపాయలు వృద్యాప పింఛన్ ఇవ్వాలని తెలిపారు. మత్స్యకార మహిళా మార్కెటింగ్ సొసైటీలకు 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. రాష్ట్రంలో ఎండిపోయిన చెరువులు కుంటలకు లీజులు రద్దు చేయాలని ప్రభుత్వం మత్స్యకారులకు ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీతలు ఫెన్సింగ్ వేయించాలి కంప చెట్లు కొట్టించాలి గుర్రపు డెక్క ఆగు తొలగించాలి అని అన్నారు. ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడేంత చేప పిల్లల కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నాబార్డు ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి వి ద్వారా మత్స్యకారులకు ఇచ్చే రుణాన్ని పునరుద్ధి దించాలి. 90% సబ్సిడీలో వృత్తి పరికరాలు బైక్లు టూవీలర్లు ఫోర్ వీలర్ బండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాగట్లపల్లిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం రాగట్లపల్లి లో శనివారం లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ విభాగం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డ్ లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి**

**వర్ధన్నపేట,జూలై26,టైమ్స్ ఆఫ్ వార్త:**

విద్యార్థులు తమ జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్ఫూర్తి అధికారి డిడబ్ల్యువో రాజమణి అన్నారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విద్య ఆరోగ్యం నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ఆరోగ్యకరమైన మాత్రమే తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు రోగ్యకరమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, పోషకాహార లేబుళ్ళను అర్థం చేసుకోవడం వారి ఆరోగ్యంపై ఆహారం ప్రభావాన్ని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు బోధించాలి. విద్యార్థులు శారీరక, మానసిక శ్రేయస్సును కలిగి ఉండాలన్నారు. ఇందులో కీలకమైన అంశం పోషకాహారం. విద్యార్థులు తీసుకునే ఆహారం వారి అభిజ్ఞా సామర్థ్యాలు, ఏకాగ్రత, శక్తి స్థాయిలు మొత్తం శ్రేయస్సును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందన్నారు. సమతుల్య పోషకమైన భోజనం అందుబాటులో ఉన్న విద్యార్థులు మెరుగైన హాజరు రికార్డులు, మెరుగైన పరీక్ష స్కోర్లు, తక్కువ ప్రవర్తనా సమస్యలను కలిగి ఉంటారు. మంచి పోషకాహారం పొందిన మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, సమస్యలను పరిష్కరించడానికి, సృజనాత్మకంగా ఆలోచించడానికి బాగా సన్నద్ధమవుతుందన్నారు. ఆరోగ్యకరమైన మధ్యాహ్న భోజన కార్యక్రమంలో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు , తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులు వర్షాకాలంలో రోడ్డుపై లభించే జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ లను తినకూడదన్నారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు విజయం మంచి అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బరిగల దేవయ్య, మనుజందర్ రెడ్డి, వాణి, అశోక్, కుసుమ కళ్యాణి, కుమారస్వామి, మంజు సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అసెంబ్లీ ఎన్నికల ముందు మా ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం..

**ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే.**

**ఎన్నికల ముందు 90 శాతం అభివృద్ధి, ఇప్పుడు లేదంటూ డ్రామాలాడుతున్నాడు.**

**పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది...**

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది..**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు ఇంచార్జ్ బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద్ద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటు న్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 25 కోట్ల మంది మహిళా మణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు కృష్ణారావు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. పార్టీ లో ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉ oడని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు టిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని, కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉ న్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేద ప్రజల కు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సి పాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ, బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,తదితరులున్నారు...

## దాడి చేసిన నిందితులపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి చేను గ్రామానికి చెందిన రాంటెంకి శివరాం పై దాడి చేసిన జాడి రవి, అతని కుమారుడు జాడి అరవింద లపై కేసు నమోదు చేయడం జరిగిందని కాసీపేట ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. కాసీపేట ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, కోమటి చేను గ్రామానికి చెందిన రాంటెంకి శివరాం కు అదే గ్రామానికి చెందిన జాడి రవి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా, రవి ని గత రెండు రోజుల క్రితం శివరాం డబ్బుల అడుగగా, ఇవ్వకపోవడంతో రవి ద్విచక్ర వాహనాన్ని శివరాం తీసుకొని తన వద్ద ఉంచుకున్నాడు, దీంతో జాడి రవి, అతని కుమారుడు అరవింద్ లు ఇద్దరూ శివరాంతో గొడవపడి, కత్తితో దాడి చేశారు. ఈ మేరకు శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కురుస్తున్న వర్షానికి కూలిన ఇల్లు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండల కేంద్రంలో గాజులపేట కాలనీకి చెందిన గంగల సిద్దయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇంటి పైకప్పు కూలిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం తమను ఆదుకుని, తక్షణమే ఆర్థిక సాయం అందించాలని సిద్దయ్య వేడుకున్నారు. అధికారులు వెంటనే స్పందించాలని కోరారు



## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ఎమ్మెల్యే మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తిరుమలగిరి మండల కేంద్రంలో శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్.మన రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల, సన్న బియ్యం,పంపిణీ లో ప్రతి పేదవాడు మూడు పూటలా సన్న బియ్యంతో కడుపునిండా అన్నం తింటున్నారంటే రేవంత్ రెడ్డి పుణ్యమే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అనడానికి ఇదే నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామం తి నరేష్, మండల నాయకులు పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యూనియన్ బ్యాంక్ అధికారుల యూనియన్ అసోసియేషన్ కరీంనగర్ రీజియన్ కార్యదర్శి చేగుంట వెంకటేష్ ఆధ్వర్యంలో దివంగత నల్లూరి వెంకట సత్యనారాయణ జయంతి సందర్భం గా రహీం బ్లడ్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం సహకారంతో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లో గల యూనియన్ బ్యాంకులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లాలోని యూనియన్ బ్యాం క్ సిబ్బంది సుమారు 25 మంది రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కంకణాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ లకు అందజేశారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన జిల్లాలోని యూనియన్ బ్యాంక్ సిబ్బందిని వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది, రహీం బ్లడ్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రేమ్ కుమార్ సింగ్, రంజిత్ లు పాల్గొన్నారు.

## మద్దిరాల మండలంలో(పిహెచ్సి) ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రం లో చేపట్టిన15వ, ఆర్థిక సంఘం నిధులతో అంచనా విలువ రూ.143 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి )భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యం సక్రమంగా ఉంటే అంతకంటే పెద్ద ఆస్తి ఏంది లేదని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడ్డ ఈ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కై సహశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు అయిలమల్లు, వల్లపు రమేష్, మండల నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ యువజన విభాగం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట బస్టాండ్లో మహిళ వద్ద నుండి బంగారం, నగదు అపహరణ..?.

**సుమారు 3 తులాల బంగారం, 3 వేల నగదు చోరీ జరిగినట్లు సమాచారం!**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




సూర్యాపేట మున్సిపాలిటీ కేంద్రంలో ని కొత్త బస్టాండ్ లో సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు, మూడువేలు నగదు చోరీ అయినట్లు సమాచారం.ఈ మేరకు ఆమె పోలీసులను ఆశ్రయించడంతో సూర్యాపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. ఈమె సూర్యాపేట జిల్లా లోని అయిటిపాముల నుండి ఆర్టీసీ బస్సు ఎక్కి సూర్యాపేటకు వచ్చిన మహిళ. సూర్యాపేట బస్టాండ్ లో దిగిన కొద్దిసేపటికే గుర్తు తెలియని వ్యక్తులు తన పర్సు కొట్టేసారని లబోదిబో అంటూ పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమా చారం.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.నిత్యం వేలాదిమందితో కిటకిటలాడే సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో ఇప్పటికైనా ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని నియమించి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉన్నత ఆశయాలతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చును

**బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఉన్నత ఆశయాలను ఏర్పాటు చేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ సూచించారు. జిల్లాలోని నెన్నెల మండలంలో గల కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఉన్నతమైన ఆశయాలు సాధించేవరకు పట్టుదలగా కష్టపడి, ఉన్నత స్థాయికి చేరుకొని, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎలాంటి చెడు ఆకర్షణలకు లోను కాకుండా మంచిగా చదువుకోవాలన్నారు. ఎల్లప్పుడూ పోలీసులు విద్యార్థులకు అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య వచ్చిన పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ఐ కే ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ అనంతరావు, ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ పి కవిత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో పోరాడి, అమరులైన సైనికుల స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సైనికుల పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ గౌరవ వందన సమర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, మే 3, 1999 ప్రారంభమైన కార్గిల్ పోరాటం 60 రోజులపాటు కొనసాగి, జూలై 26,1999న విజయంతో ముగిసిందని గుర్తు చేశారు. ఈ పోరాటంలో 527 మంది సైనికులు వీర మరణం పొందారని, వారి త్యాగానికి, వారి కుటుంబ సభ్యుల ధైర్యానికి దేశ ప్రజలంతా రుణపడి ఉంటారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ప్రతి ఒక్కరిల్లో స్ఫూర్తిని, ప్రేరణ కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, భోజనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలి"

- అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తాం
- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుంచి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందుభాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## 'దేశ సైనికులతోనే సస్యశ్యామలం"

**ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షుడు బెజుగం అశోక్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



మన దేశ సరిహద్దుల్లో సైనికుల భద్రత చర్యల వల్లనే మన భారతదేశం సస్యశ్యామలమైందని ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు బేగం అశోక్ అన్నారు. బోధన్ బస్టాండ్ బర్కత్పురాలోని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యాలయంలో జూలై 26న భారతదేశ గర్వించదగ్గ విజయస్ఫూర్తి కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు శ్యామ్ సుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షులు అశోక్ హాజరై మాట్లాడుతూ ఇదే రోజు సరిగ్గా 25 సంవత్సరాల క్రితం కార్గిల్ యుద్ధంలో మన సైనికులు విజయడంకా మోగించి దేశానికి మరుపురాని రోజును ఇచ్చారని, వారి సేవలు ఎంత కొనియాడినా తక్కువేనని అన్నారు. వీర జవానుల సేవా తత్పర్యమే నేటి భారతదేశం సస్యశ్యామలంగా ఉన్నదని అన్నారు. తదనంతరం ఇండియన్ ఆర్మీలో విశేష సేవలు అందించి రిటైర్మెంట్ చేసుకుని తిరిగి జిల్లాలో వివిధ రంగాలలో సేవ చేస్తున్న నాయక్ ర్యాంక్ సైనికులు సాయ రెడ్డి, సాంసంన్, గంగా ప్రసాద్ లకు ఘనంగా మెమొంటోలు శాలువులతో సత్కరించారు. వీరు వారి ఇండియన్ ఆర్మీలో చేసిన కార్యక్రమాలు, వారి ఉద్యోగరీత్యా అనుభవించిన మధుర స్మృతులను సందర్శకులకు తమ సంభాషణ ద్వారా వివరించారు. తదనంతరం సభా ప్రాంగణం భారతమాత కి జై అంటూ నినాదాలతో హోల్దరిల్లింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ వి. శ్రీనివాసరావు, కార్యనిర్వాహన అధికారి వైవి రామ్మోహన్రావు, సతీష్ షహ, మోటూరి మురళి, జ్ఞాన ప్రకాష్, డాక్టర్ అంకిత్ గర్వాల్, బీరెల్లి విజయరావు, జితేంద్ర మలాని, రాజ్కుమార్ సుబేదార్, శ్రీకాంత్ జవహార్ నర్సింగ్ రావు, తదితరులతో పాటు సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చింతకానిలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని:**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో పల్లె దవాఖానా వైద్యులు, ఫీల్డ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి జ్వరం కేసుకు డెంగ్యూ RDT కిట్తో పరీక్ష చేయాలని, పాజిటివ్ వచ్చినవారిని వెంటనే చింతకాని కేంద్రానికి రిఫర్ చేయాలని ఆదేశించారు. జ్వర బాధితులను కనీసం మూడు రోజుల పాటు ఫాలోఅప్ చేయాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్తకు 25 కిట్లు అందించామని, గ్రామ స్థాయిలోనే పరీక్షలు జరిపేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రోజూ డ్రై డే యాక్టివిటీలను నిర్వహించాలని, పంచాయతీలతో సమన్వయం పాటించాలని సూచించారు. ఏ గ్రామంలో నాలుగైదు జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీటి శుద్ధి, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎండీవో చుంచు శ్రీనివాసరావు, ఎంపీవో పర్వీన్ కైసర్, యూడీసీ వేణుగోపాల్, సిహెచ్ఓ వీరేందర్, సూపర్వైజర్లు కృష్ణారావు, నాగేశ్వరరావు, రేచల్ రాణి, అలాగే వైద్యులు డాక్టర్ అనిల్, డాక్టర్ గ్రీష్మ తబుసం, మధుమయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని:**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సిలువేరు స్రవంతి ఇంటికి శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరగింది. ఈ కార్యక్రమాన్ని అఖిలపక్ష నాయకులు నిర్వహించారు. ఇళ్ల కల నిజం చేస్తున్న ప్రభుత్వం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, వంకాయలపాటి లచ్చయ్య, తోటకూరి వెంకట నరసయ్య, కంభం వీరభద్రం, సిలివేరి సైదులు, ఆలస్యం రవి, ముత్తినేని వెంకటేశ్వరరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, ఎల్లంపల్లి చిన్నప్పరావు, వంకాయలపాటి గోపాలరావు, తన్నీరు చిన్నబ్బాయి, కంభం నాగేశ్వరరావు, తోటకూరి పుల్లారావు, వెచ్చ మంగపతిరావు, కారంగుల లింగమూర్తి, కొనపర్తి చారి, గురజాల జయ, సిలివేరు శంకర్, చిలువేరు వెంకన్న, సిలివేరి వీరబాబు, సిలివేరి వెంకటి, ఉల్లి కృష్ణమాచార్యులు, దూశర్ల పిచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా ఆలయ్ - బలయ్

**పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి ఘన సన్మానం..**

**ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల, వడ్డేపల్లి రాజేశ్వరరావు..**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ నందు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆలయ్ - బలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సం దర్భంగా దళిత, బహుజన, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న దళిత నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘన స్వాగతం పలికి సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, మంద కృష్ణ మాదిగ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర రావు మాట్లాడుతూ, "మంద కృష్ణ దశాబ్దాలుగా దళి తుల వర్గీకరణ హక్కుల కోసం చేపట్టిన ఉద్యమాలు తెలుగు రాష్ట్రాల్లో చరిత్రలో నిలిచిపోతాయి" అని, రాష్ట్రపతి చేతులు మీదుగా పద్మశ్రీ అవార్డు అం దుకోవడం చాలా గర్వకారణం అని, అదేవిధంగా వా రి కష్టానికి తగిన గుర్తింపు లభించిందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంఎఫ్ఐఎన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరత

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




రిజర్వ్ బ్యాంక్ ద్వారా గుర్తింపు పొందిన స్వీయ నియంత్రణ సంస్థ ఎస్ఆర్ఓ మైక్రోఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ నెట్వర్క్(ఎంఎఫ్ఐఎన్) ఆధ్వర్యంలో శనివారం మైక్రోఫైనాన్స్ అవగాహనా కార్యక్రమం కింద ఆర్థిక సాక్షరత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ, వెనుకబడిన సమాజంలో ఆర్థిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అంశాలు గురించి,ఆర్థిక సంస్థల రకాల గురించి అవగాహన కల్పించారు. ఆర్బీఐ నియంత్రిత, రాష్ట్ర స్థాయిలో నమోదైన, అనధికారిక రుణదాతల మధ్య తేడాలు, అధికారిక సంస్థల నుండి రుణం తీసుకోవడం వలన కలిగే లాభాలు, మైక్రోఫైనాన్స్ అవగాహన, ఆర్బీఐ మార్గదర్శకాలు, బాధ్యతాయుత రుణ ప్రవర్తన, క్రెడిట్ స్కోర్ ఆరోగ్యం, సమయానికి చెల్లింపులు చేయడంతో మంచి క్రెడిట్ హిస్టరీ పెంపు, మోసాల నివారణ, గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై, సైబర్ భద్రత సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిషింగ్, నకిలీ కేవైసీ కాల్స్, యూపీఐ మోసాల గురించి వివరిస్తూ పలు సూచనలు చేశారు. ఓటీపీ లు, పాస్ వర్డ్ లు ఎప్పుడూ ఎవరితో పంచుకోవద్దని, గుర్తు లేని లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంకు నుండి వచ్చే కాల్స్ నిజమైనవేనా అని ధృవీకరించుకోవాలన్నారు. ఆర్థిక మోసాలు, స్కాములను గుర్తించడం, నివారించడం, ఫిర్యాదు, పరిష్కార వ్యవస్థ ,సైబర్ మోసాలు జరిగినప్పుడు సంబంధిత వెబ్సైట్ లేదా 1930కు ఫోన్ చేసి, నివేదించాలని తెలిపారు. అనంతరం వివిధ విభాగాల అధికారులు మాట్లాడుతూ, అన్ని ఎంఎఫ్ఐఎన్ సభ్య సంస్థలు ఆర్బీఐ నియంత్రితవే అని స్పష్టం చేశారు. రుణగ్రాహకులు తమ హక్కులు తెలుసుకుని, బాధ్యతాయుత రుణ ప్రవర్తన పాటించాలని కోరారు. అనధికారిక రుణదాతల నుండి దూరంగా ఉండాలని, తప్పుడు రుణ మాఫీ ప్రచారాలపై నమ్మకంగా ఉండకూడదని తెలిపారు. కేవైసీ పత్రాలు రక్షించుకోవడం చాలా ముఖ్యమని, మోసాలు నివారించడానికి ఎవరితో వివరాలు పంచుకోకూడదని సూచించారు. ఇతరుల కోసం మీ పేరుతో రుణం తీసుకోవడం ప్రమాదకరమని, ఇది క్రెడిట్ స్కోర్, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. రుణ చెల్లింపుల ఆలస్యాన్ని ప్రోత్సహించే తప్పుడు ప్రచారాలు మోసపూరితమైనవని, ఆర్బీఐ డిసెంబర్ 11, 2023న విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఇలాంటి ప్రవర్తనను స్థానిక అధికారులకు నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ఐఎన్ ఉపాధ్యక్షుడు పిఎం కమలేష్, ఎల్డిఎం తిరుపతి, సౌత్ ఇండియా ఇన్వెస్ట్ నవీన్, సతిన్ క్రెడిట్ కేర్ రాజు, జిల్లాలోని అన్ని మైక్రోఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీలో మధిరకు భారీ ప్రాతినిధ్యం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఖమ్మం జిల్లా కమిటీ తాజాగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో మధిర నియోజకవర్గానికి గౌరవప్రదమైన స్థానం లభించింది. మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం మండలాలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు గార్లపాటి రమేష్, రాంబాబు, పారా శ్రీనివాసరావు, అరుణ్ కుమార్ లను కమిటీలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో టీయూడబ్ల్యూజేలో కీలకపాత్ర పోషించిన శ్రీరామోజు యోగేష్కు నూతన కమిటీలో స్థానం కల్పించడంతోపాటు మధిర డివిజన్ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. అలాగే పాగి బాలస్వామికి జిల్లా కార్యవర్గంలో సహాయ కార్యదర్శిగా అవకాశం దక్కింది. ముఖ్యంగా ఈ కమిటీ ద్వారా యూనియన్ బలోపేతం, డివిజన్-మండల స్థాయి కమిటీల ఏర్పాటు, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వనున్నట్లు నేతలు తెలిపారు. కొన్ని రోజులుగా మధిర నియోజకవర్గంలో జర్నలిస్టుల మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించేందుకు జిల్లాకమిటీ చొరవ తీసుకుంటోంది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ మాట్లాడుతూ... "జర్నలిజం విలువలకు భంగం కలిగించే చిల్లర వ్యవహారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. విలువైన జర్నలిస్టులు సమాజంలో ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పథకాలపై బాధ్యతాయుతంగా రిపోర్టింగ్ చేయాలి" అని సూచించారు. త్వరలోనే మధిర డివిజన్ కేంద్రంగా యూనియన్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు వెల్లడించారు. నియోజకవర్గానికి గౌరవం తేవడం, అనేక మంది సీనియర్ జర్నలిస్టులకు బాధ్యతలు అప్పగించడం పట్ల జర్నలిస్టు వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండలంలోని చింతకాని, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లోని సొసైటీలను ఏడిఏ మధిర విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. సొసైటీ లో ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్సై నాగుల్ మీరా, మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
27-07-2025


# దేశం కోసం తమ ప్రాణాలర్పించిన అమర జవాన్లు దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారు

- సైనికుల వీరత్వానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నాం
- వాజ్ పెయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి హెచ్చరికగా మారింది
- ఉగ్రదేశానికి చమటలు పట్టించి స్థావరాలను కూల్చిన ఘనత భారత సైన్యం, మోదీకి దక్కుతుంది
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా
- కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ ఎల్లమ్మగుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్థూపాన్ని సందర్శించి కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు. దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు. భారత భూభాగం నుంచి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ్ పేరు మీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి, మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నాం అన్నారు. పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పెయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు. ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని, వారి తెగువను ఆదర్శంగా తీసుకొని ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటికి ఒక హెచ్చరికను జారీ చేసాం అని అన్నారు. 2014 నుంచి బిజెపి అధికారంలోకి వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు. మోదీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీకి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన రియల్ హీరోస్ అయిన భారత సైనికులను తలుచుకుంటూ వారికీ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత జవాన్ల పరాక్రమం ధైర్యానికి దేశభక్తికి ప్రతీక

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాల గల కార్గిల్ అమరవీరుల స్థూపానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ 1999 జమ్మూ కాశ్మీర్ లడక్ కార్గిల్ జిల్లా పర్వతప్రాంతన్నీ పాకిస్తాన్ సైన్యం ఆక్రమించడాని భారత సైనిక జవాన్లు ధైర్య సాహసలతో సమర్థవంతంగా కార్గిల్ యుద్ధంలో జవాన్లు ప్రాణ త్యాగం చేసి విజయం సాధించారని, మాతృభూమి కోసం భారత వీర జవాన్లు పరాక్రమం ధైర్యానికి దేశభక్తికి ప్రతీక అని, నేటి యువత జవాన్ల దేశభక్తి ధైర్య సాహసం ఆదర్శంగా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్, మాణిక్ రాజు, వెంకటరమణ గౌడ్, చిన్యా నాయక్, చుక్కాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షాలు అప్రమత్తంగా ఉండండి

## బయటకు రావాల్సిందేనంటే అత్యవసరమైతే మాత్రమే రావాలి

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు కోరారు. వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం, వచ్చే 48 గంటల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. పౌరులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించిన సీఐ కరెంట్ పోల్స్, మాన్‌హోల్స్ దగ్గర జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. వరదల కారణంగా ఎక్కడైనా అప్రతికూల పరిస్థితులు తలెత్తితే, పోలీస్ విభాగం వెంటనే స్పందించి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అత్యవసర సహాయం కోసం ఈ నంబర్లకు సంప్రదించండి: బాలానగర్ పోలీస్ స్టేషన్: 8712663209, సెక్టార్ 1 ఎస్ఐ వినోద్: 8712554136, సెక్టార్ 2 హాజీ మియా: 8712663384, సెక్టార్ 3,4 సరితా పటేల్ రెడ్డి: 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్: 040-29555500, 8712663209, 9000113667, GHMC ICCC కంట్రోల్ రూమ్: 8712674000, బాలానగర్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన అత్యవసర నంబర్లు 24 గంటలు సేవలందిస్తాయి అని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అపశ్రుతి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ నర్సింహా రాజు పునరుద్ఘాటించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలము నాగిలిగొండ గ్రామం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన 3 చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కుల అందుకున్న వారి వివరాలు. షేక్ షాజహాన్ 15 వేల రూపాయలు, దండ భారతమ్మ25000 వేల రూపాయలు ,అరికోట్ల చిన్నమ్మ60000 వేల రూపాయలు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య, కోశాధికారి పంది మురళి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం,షేక్ బాషా, కొనకంచి నరసింహారావు, అరికోట్ల బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండల నేరడ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనం చిన్నప్ప , మంకెన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల మొహంలో సంతోషాలను వెదజల్లుతున్నాయి. పది సంవత్సరాల కాలం పాలించిన పాలకులు ఒక్క గృహం కూడా ఇవ్వకపోవడం దౌర్భాగ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వం అని నాటి నుండి నేటి వరకు కూడా నిరుపేదలకు ఇల్లు కట్టించిన ఘనత చరిత్ర ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరిక నాగేశ్వరరావు, పులిపాటి లక్ష్మీపతి ,ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పంతంగి అనూష, చిత్రా సరిత ,షేక్ పటాన్ మక్బూల్, కోట చిన్నబుచ్చాలు, మక్కాల నాగరాజు ,షేక్ నాగుల్ మీరా, చిత్రా వేణు, కొణిజర్ల సత్యనారాయణ, గుత్తికొండ నాగభూషణం, పంచాయతీ గుమ్మస్తాలు కనకపుడి శంకర్ ,గొర్రుముచ్చ నానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంద క్రిష్ణ మాదిగను సన్మానించిన ఎంఆర్ పిఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



అన్ని వర్గాలపేదల, దళితుల హక్కులకై నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసి ఎస్సి వర్గీకరణ సాధించి పద్మశ్రీ పురస్కారానికి అర్హుడై రాష్ట్రపతి చేతులు మీదుగా అవార్డు అందుకున్న మంద క్రిష్ణ మాదిగ ను ఎం ఆర్ పి ఎస్ మాజీ యూత్ లీడర్ బుల్లెట్ రవి, అర్జున్, సీనియర్ బీసీ నాయకుడు తేల్ల హరికృష్ణ తో కలిసి లు ఘనంగా సన్మానించారు. శనివారం బిజెపి సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావు బోయన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్ లో నిర్వహించిన అలయ్– బలయ్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద క్రిష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పిఅంబేద్కర్ విగ్రహం బహుకరించారు. కార్యక్రమం లో నజీర్, రహమాన్, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేపిహెచ్ బిలో టి.క్యూ హబ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

## నిర్వాహకులు సాయి ని అభినందించిన కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఎం. ఎల్ .ఏ మాధవరం కృష్ణ రావు కే.పి.హెచ్ బి రోడ్ నెం.4 లో టి.క్యూ హబ్ ప్రారంభించారు . ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా , మాజీ కార్పొరేటర్ బాబు రావు , బిఆర్ఎస్ నాయకులు పాతూరి గోపి , సాయి తదితరులు పాల్గున్నారు

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్నారని ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని , టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, లు అన్నారు,మండల పరిధిలోని చిరునోముల ,గ్రామంలో శనివారం, తెల్లబోయిన శ్రీను నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన,చేసిన,పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్, మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,గ్రామ శాఖ నరసయ్య శాస్త్రి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , ఎం సంజీవరావు,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రునాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి చిత్ర ఆదిలక్ష్మి, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కు అందజేత


టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం



నాగారం మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన లింగాల పద్మ కి సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కాగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతొ సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న నాగారం మండలం అధ్యక్షుడు తోడుసు లింగయ్య ఆదేశానుసరం నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వలి అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో కొంత మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొదిలిలింగయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు చిప్పలపల్లి శేఖర్ బడే సాబ్ అక్బర్ తదితరులున్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:–



గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన తాటికొండ పోషయ్య ఇల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన పోషయ్య గ్రామంలో రజక కులవృత్తి నిర్వహించుకుంటూ, కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పోశయ్య పెంకుటిల్లు వర్షానికి కూలిపోవడంతో, ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి, పోషయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులతో సమీక్ష : ఎమ్మెల్యే కృష్ణా రావు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలి.. కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్, మరణంతో ఆ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఇచ్చే విధంగా కృషి చేయాలని.. అలాగే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 27-07-2025


## "సాహిత్య సమరాల సవ్యసాచి దాశరథి"

### తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్




ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య జీవితంలో పోరాటం సాహిత్యం సమాంతరంగా సాగాయని, గ్రంథాలలో ఆయన సాహిత్య సమరాల సవ్యసాచిలా విజయాలు సాధించాడని సారంగపూర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి తెలంగాణ సాహిత్యకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సాహిత్య అకాడమీ సమావేశం మందిరంలో జరిగిన దాశరథి సాహితీ సప్తాహం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించినహాకవి సమ్మేళనం లో "బ్యారక్ నెంబర్ 8" కవితను వినిపించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలంగాణ చరిత్రకారుడు విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డిహానారాయణరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారిలు ఘనపురం దేవేందర్ ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, కారం శంకర్, డాక్టర్ సుంకరి రమేశ్, పోతన జ్యోతి, శరణ్య, సోమశిల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితంగా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు

### పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కొనేళ్లుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందని,ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రశ్నించి నిలదీసిందని దీని ఫలితంగానే తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీలో తే యూ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు పెడుతున్న దృశ్య గర్ల్స్ హాస్టల్స్ సరిపోవడం కష్టమవుతుందని తొందరగా నూతన గర్ల్స్ భవనాన్ని నిర్మించాలని, సరిపోయే ఫ్యాకల్టీని భర్తీ చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఇంజనీరింగ్ కోర్సులు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉపాధి కోర్సులు తీసుకురావడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త భవనాలు, ఆడిటోరియం, స్టేడియం, నిర్మించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం పిడిఎస్ యూ విద్యా సంఘం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తే.యు పి డి ఎస్ యూ నాయకులు రాకేష్, కే. గౌతం రాజ్, రాజేందర్, రాము తదితదిరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### సీనియర్ నేత తోట గంగాధర్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గంగాధర్ భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం బోధన్ మండలం భవానీపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగుతుంది అని కొనియాడారు.నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు.పేద ప్రజల ఆదరణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయపాటి శివరాం ప్రసాద్, లింగారాం, సుబ్బారావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ కూడాసర్వేలో పాల్గొన్నారు. ఆసుపత్రిలో ఓపీ విభాగం, ప్రసూతి గది, రక్త నమూనా సేకరణ కేంద్రం, ఫార్మసీ, స్టోర్‌రూమ్, ఇన్‌పేషెంట్ విభాగాలను అధికారులు విపులంగా పరిశీలించారు. ఆసుపత్రి స్వచ్ఛత, సిబ్బంది పనితీరు, రోగుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వైద్యాధికారి డా.హేమిమా, ఆరోగ్య విస్తరణాధి కారి వెంకట రమణ, వైద్య సిబ్బందితో మాట్లాడిన అధికారులు, సేవల నాణ్యతపై అభినందనలు తెలిపారు.



# అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు..

- పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే...
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి...
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రజల పరిస్థితి తెలుసుకోవడం కోసం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఉర్దూఘర్ ని పరిశీలించారు. ముందుగా అనిల్ టాకీస్ చౌరస్తా మెయిన్ రోడ్ లో గల కల్వర్టుని పరిశీలించి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం మున్సిపల్ సమావేశ భవనంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.వర్షాలకు లీకేజీలను అరికట్టడం కోసం జిల్లా ఆస్పత్రిలో 40 లక్షలతో ఆసుపత్రి పై రేకులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అధికారులు తప్పులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు సమస్యలు ఏమైనా ఎదురైతే మున్సిపల్ కమిషనర్ ,సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణంలోని ఉర్దూఘర్ ను కూడా అభివృద్ధి చేసుకుందామన్నారు. 22 కోట్లతో జిల్లాలో పాఠశాలల టాయిలెట్స్ నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ పన్నులు వసూలు చేసే క్రమంలో వ్యత్యాసం చూపించవద్దని అన్నారు. పన్నుల కోసం వచ్చే అధికారులకు సహకరించాలన్నారు.అసెస్మెంట్ నూతన ఇండ్ల నిర్మాణాల విషయంలో మున్సిపల్ నుండి సర్వే నిర్వహిస్తున్నామన్నారు.పాత ఇండ్లు తీసి కొత్తవి కడుతున్నందుకు సంతోషిస్తున్నన్నారు. పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తూము శరత్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# పక్షం రోజులకోసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలి
- నిర్వాహకులు, సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- రెసిడెన్షియల్ స్కూల్, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ / డిచ్పల్లి

గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. డిచ్పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల /కళాశాలతో పాటు, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందేలా చూడాలని ఆదేశించారు. గురుకులంలో 640 మంది విద్యార్థినులు ఉండగా, వారికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. మెనూను పరిశీలించి, తదనుగుణంగా ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, నేర్పిస్తున్న ఆటపాటల గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు కోడిగుడ్డు అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కింద పనులు పాక్షికంగా చేపట్టి, అర్ధాంతరంగా నిలిపి వేయడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని పూర్తి చేసి తరగతి గదుల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, విద్యార్థుల నమోదుతో పాటు క్రమం తప్పకుండా వారు బడికి వచ్చేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

### కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతంతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొందరు జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపించేలా చూస్తామని, స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే కంటేశ్వర్ రైల్వే కమాన్, ముబారక్ నగర్ వంటి ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచించారు.

### అత్యవసర శాఖలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం.. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.., భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462-220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న నిజామాబాద్ నగరంలోని 167 ఇళ్ల యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు అందించామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. విష జ్వరాలు ప్రబలిన కాల్పోల్ తండాలో వెంటనే వైద్య శిబిరం నెలకొల్పి, పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
27-07-2025
9

# రాజీనామా చేశారా? తీసుకున్నారా? దేశవ్యాప్తంగా చర్చ?

(మొదటి పేజీ తరువాయి)..

పొందేలా చేసింది. భారతీయ జనతా పార్టీ ధనఖడ్ ను ఉప రాష్ట్రపతిగా ఎంపిక చేయడంలో రాజస్థాన్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలో ప్రాబల్యం కలిగిన జాట్ సామాజిక వర్గ ఓట్లను దృష్టిలో ఉంచుకొని ఉపరాష్ట్ర పదవి ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన భారతీయ జనతా పార్టీ పట్ల చూపిన విధేయత, న్యాయ శాస్త్రంలో ఆయనకు ఉన్న అనుభవం, వాక్చాతుర్యం సుప్రీంకోర్టులో గౌరవం పొందారు. 2019 లో భారతీయ జనతా పార్టీ అధిష్టానం పశ్చిమబెంగాల్ గవర్నర్గా నియమితులైన అనంతరం భారతీయ జనతా పార్టీ అనుకూలంగా వ్యవహరిస్తూ ఆ రాష్ట్రంలో మైలేజీని పెంచారు. భారత ఉపరాష్ట్రపతిగా ఎంపికైన మంత్రం రాజ్యసభ చైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. బలమైన ప్రతిపక్షాలు సభా కార్యక్రమాలను అంతరాయం కల్పిస్తున్నప్పటికీ అతనిలో దాగి ఉన్న విజ్ఞాన చతురతతో ఎదుర్కొంటూ బిజెపి అనుకూలంగా వ్యవహరిస్తూనే రాజ్యాంగ విలువలను కాపాడుతూనే ఆయన ప్రదర్శించిన తీరు ప్రశంసనీయమైంది. రైతు ఇంటి పిల్లోడు రాజ్యాంగ పీఠాస్తుడిగా ఎదిగిన ధనఖడ్ మోదీ, షా జాతీయ దేశ రాజకీయ నాటక శాలలో ఉప రాష్ట్రపతి ఐనా, ఇంకెవరైనా పార్టీ లైన్ కు వ్యతిరేకంగా వ్యవహరించి గొప్పవారు కారు .. పదవి కూడా రాదు.. వ్యవస్థ అంతా తమ చేతుల్లోనే ఉన్నది అనే శాసనాత్మక ధోరణి అవలంబిస్తున్న జాతీయ నాయకత్వం ధనఖడ్ రాజ్యసభలో ప్రతిపక్షాల పట్ల అవలంబిస్తున్న మెత్తక వైఖరిని శంకిస్తూ అర్ధాంతరంగా అతనితో రాజీనామా చేయించిందన్న పుకార్లు షికారులై జాతీయ మీడియాలో హోరెత్తిస్తున్నాయి. అంతే గాక గతంలో బిజెపి జాతీయ అగ్ర నాయకులైన లాల్ కృష్ణ అద్వానీ, వెంకయ్య నాయుడు ను ఫేర్వెల్ పార్టీ లేకుండా తప్పించిన ఉదంతాన్ని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అంతేగాక రాజేష్ భవాని, యశ్వంత్ సిన్హా, అర్జున్ ముండా, వంటి నేతలను నాడు సాగనంపిన తరహా లోనే ఇప్పుడు ఉపరాష్ట్రపతి ధనఖడ్ ను సాగనంపిన తీరు ఒకటేనని సీనియర్ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో ఆయన వ్యవహార శైలి పై రాష్ట్రీయ స్వయం సేవక్ వర్గాలు పలుమార్లు విమర్శించిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఉప రాష్ట్రపతి పదవిని నేరుగా తొలగించే అధికారం దేశ ప్రధానికి లేదు. ఆర్టికల్ 67 (బి) ప్రకారము ఉపరాష్ట్రపతి తనకు తాను తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించుకోవచ్చు. ఈ విషయాన్ని గ్రహించిన అగ్రనాయకత్వంఇటువంటి పరిస్థితులలో బిజెపి అగ్ర అంతర్గత నాయకత్వానికి ధనఖడ్ అనుసరిస్తున్న తీరును గమనిస్తున్న మోడీ,షా లు అదునుచూసి దేశ ప్రధాని విదేశాల పర్యటనలో ఉన్న సమయాన ధనఖడ్ తో రాజీనామా చేయించడం దేశ వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారిన విషయం దేశ ప్రజలకు తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షాల విమర్శలు తీవ్రస్థాయిలో పెరిగినప్పుడల్లా విదేశాలలోని



వేదికలను భారత ప్రధాని వాడుకొని ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందే నాయకుడిగా ప్రాజెక్ట్ చేసుకోవడం పట్ల జాతీయ స్థాయిలో జరిగే చర్చ నుండి తప్పుకుంటున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అంతేగాక తాను దేశంలో లేనప్పటికీ రాష్ట్రపతి, కేంద్ర హోంశాఖ మంత్రిత్వ శాఖ ద్వారా దేశాన్ని నియంత్రించడం తన చేతిలోనే ఉన్నట్లు సంకేతాలు పంపడం గత దశాబ్ద కాలంగా చోటు చేసుకుంటున్న విషయాలే అని ప్రతిపక్షాలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్న విషయం తెలిసిందే. ఈనెల 24 వరకు ఉప రాష్ట్రపతి పదవిలో ఉన్న ధనఖడ్ మరుసటి రోజు రాజీనామా చేసిన ఆయన, దేశ రాజ్యాంగాన్ని మౌన ముద్రలో ఉంచే ప్రయత్నానికి బిజెపి ప్రారంభించనున్నదా అని సేఫలజిస్టులు అభిప్రాయ పడు తున్నారు. అంతేగాక భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా భావించే బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఆర్జెడి, నితీష్ కుమార్ ను బలహీనపరిచి బిజెపి స్వతంత్రంగా విజయం సాధించాలన్న వ్యూహంలో భాగం కావచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బీహార్ లో జేఎంఎం, కాంగ్రెస్, ఆర్ జె డి ఘట్ భంధన్ తో పాటు, నితీష్ కుమార్ ను రాజకీయంగా బలహీనపరిచి నియంత్రణ చేసేందుకు ఉప రాష్ట్రపతి రాజీనామా ఉదాహరణంగా మారవచ్చునని పలువురు భావిస్తున్నారు. అంతేగాక ఆ రాష్ట్రంలో ఓబిసి/ ఎస్సి/ ఎస్ టి సామాజిక బలాన్ని పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ధనఖడ్ రాజీనామా ఉదంతం, అంతగా ప్రాముఖ్యత లేని విషయంగా బిజెపి జాతీయ నాయకత్వం అభిప్రాయపడినట్లు విశ్వసించిన సమాచారం. అంతేగాక బీహార్ రాష్ట్రంలో జాతీయ ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెట్టిన ఎస్ ఐ ఆర్ ను ప్రతిపక్షాలు విస్తృతంగా ప్రచారం చేయడంతో రాష్ట్రపతి రాజీనామా మరుగున పడే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు రాజకీయ పండితులు ఊహిస్తున్నారు. పార్లమెంట్లో ధనఖడ్ పెద్ద ఆసెట్ గా ఉండేవారు కానీ మోదీ,షా ద్వయం డామేజ్ కంట్రోల్ చేసుకునేందుకు సామాజిక వర్గాల సమీకరణం సమీకరణల భాగంగా ఉప రాష్ట్రపతిగా బిజెపి పరిశీలనలో ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి కే సక్సేన, జమ్ము కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, కాంగ్రెస్ పార్టీ రెబల్ పార్లమెంట్ సభ్యుడు శశిధరూర్, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మరో నాయకుడు తో పాటు బీహార్ ఎన్నికల్లో ముస్లింల ఓట్లు ఆకర్షించేందుకు బీహార్ గవర్నర్గా ఉన్న ఆరీఫ్ మహమ్మద్ ఆన్సారిని నియమించుకుంటుందో వేచి చూడాల్సిందే. బీహార్లో నితీష్ కుమార్ నేతృత్వంలోనీ ఎన్ డి ఏ ప్రభుత్వం పై యాంటీ ఇంకంబెన్సే మేల్కొని ఉన్న విషయం ఎన్డీఏ కూటమికి తెలిసిందే. కుల రాజకీయాలు ఆధారంగా 14% యాదవ ఓటర్లు, 17 శాతం ముస్లిం ఓటర్ల తో పాటు, నిరుద్యోగం, పేదరికం, అభివృద్ధి మంచి సమస్యలపై ఆర్ జె డి ఘట బంధన్ ఆధారపడి ఉంది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ, జెడి(యు) హిందుత్వ విధానాలు, సిఎఎ,వక్ఫ్ సవరణ బిల్లు, అభివృద్ధి వాగ్దానాలతో పాటు, ఓబిసి, ఈబీసీ, ఎగువ కులం ఓట్లపై ఆధారపడి ఉండటమే గాక ఎలక్షన్ కమిషన్ ఎస్ ఐ ఆర్ ఓటర్ల లిస్టు పై ఆధారపడి ఉంది..

అంతేగాక భవిష్యత్తులో హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ లో బలంగా కలిగివున్న జాట్ సామాజిక వర్గాన్ని భవిష్యత్తులో ఎలా సంతృప్తిపరుస్తుందో కాలమే నిర్ణయించనున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఉపరాష్ట్రపతి పదవి సూపర్ రాజ్యాంగ పదవి. పార్టీకి సమయానుకూలంగా పనికొచ్చేవ్యక్తిని నియమించుకుంటుందా! లేక ఆర్ఎస్ఎస్,బిజెపి భావజాలం కలిగిన నాయకుడిని ఉప రాష్ట్రపతిగా నియమించు కోనున్నదా వేచి చూడాల్సిందేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐతే ఈ వ్యవహారాలన్నిటిని ప్రతిపక్షాలు ఎలా రాజకీయగా లబ్ధి పొందుతారో, మోది,షాల వ్యూహాలను, బీహార్లో ఎలక్షన్ కమిషన్ ఎస్ ఐ ఆర్ ఎత్తుగడలను ఎలా పార్లమెంట్లో లేవనెత్తి దేశ ప్రజల దృష్టిని ఎలా ఆకట్టుకుంటా రో వేచి చూడాల్సిందే.

## జాన్కంపేట్లో చోరీ...

### రూ. 90వేల విలువైన బంగారం, వెండి అపహరణ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లోకి చొరబడి 8గ్రాముల బంగారం,10 తులాల వెండిని అపహరించుకు పోయారు. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన మిద్దె గోదావరి అనే మహిళ తన ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా దుండగులు లోపలికి ప్రవేశించారు. పడకగది పక్క గదిలోని బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి పట్టగొలుసులను ఎత్తుకెళ్లారు. ఉదయం నిద్రలేచిన గోదావరి ఇల్లంతా చిందరవందరగా ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి తన కుమారులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు వెంటనే ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ చోరీలో మొత్తం రూ.90వేల విలువైన సొత్తు పోయినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమ మాట్లాడుతూ...ఆరుబయట లేదా ఇళ్లలో నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలువైన నగలు, బంగారంతో అజాగ్రత్తగా పడుకోకూడదని హెచ్చరించారు. చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'

(మొదటి పేజీ తరువాయి)..

కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ను వీడినా, తిరిగి కాంగ్రెస్లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్రెడ్డి ఒక నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు.

## దాస్నగర్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం

### కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. ఒకరు మృతి, నలుగురికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలంలోని దాస్నగర్ టీ-జంక్షన్ వద్ద శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, నలుగురు గాయాలపాలయ్యారు. మృతురాలు మాక్లూర్ గ్రామానికి చెందిన లిలిషేక్ మహమ్మదీ (62)గా పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే... మాక్లూర్కు చెందిన షేక్ సోహెల్, తన తల్లి మహమ్మదీ, వదిన సాదియా, ఆమె చిన్నారులు జాక్రా (6), సాద్ (2) తో కలిసి, పిల్లల అనారోగ్య కారణంగా నిజామాబాద్ ఆసుపత్రికి స్వంత TS08ET1791 నంబర్ కారులో బయలుదేరారు. వారు దాస్నగర్ టీ-జంక్షన్ వద్ద నిజామాబాద్ వైపు మలుచుండగా, అదే సమయంలో నిజామాబాద్ డిపో-2కు చెందిన, వరంగల్కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు అతివేగంగా వచ్చి కారును ఢీకొంది. ఢీకొన్న ఉద్ధృతికి కారులో ఉన్న మహమ్మదీ తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలించేలోపే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు నడిపిన షేక్ సోహెల్, కుటుంబ సభ్యులు గాయపడగా, జాక్రా చేతి విరుగుడు గాయంతో బాధపడుతోంది. గాయపడిన వారంతా నిజామాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై మృతురాలి భర్త షేక్ అహ్మద్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### డిప్యూటీ సీఎం పిఏ కృష్ణసాగరపు రాజేష్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఈనెల 31న ఖమ్మం నగరంలో జరిగే ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క పిఏ కృష్ణసాగరపు రాజేష్ మధిర నియోజకవర్గం విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచనల మేరకు దళిత విద్యార్థులు గురుకులలో చదువుకునేలా ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించి దళిత విద్యార్థులకు గురుకులంలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని తెలియజేశారు. ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్లు దళిత విద్యార్థులకు కురుకుల్లో చదువుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సోషల్ వెల్ఫేర్ జోనల్ ఆఫీసర్ స్వరూప రాణిని సంప్రదించాలని తెలియజేశారు.

## వీడీసీ లు మంచిని గ్రహించి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి

### వీడీసీ లపై ఎలాంటి వివాదాల కేసులు వేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

### స్పష్టం చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

### గ్రామ అభివృద్ధి కమిటీల పై గ్రామ ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





గ్రామాభివృద్ధి కమిటీలు తమ గ్రామాల్లోని మంచిని గ్రహించి గ్రామాభివృద్ధి కోసం పాటుపడే పనులు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తల్లారంపూర్ గ్రామం, ఎర్గట్ల మండల్, మోర్తాడ్ మండలం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల వలన గ్రామ ప్రజలకు అనేక సమస్యలకు అతిగా బహిష్కరనలు, జరిమానాలు వంటి అంశాలు ప్రజల్లో ఎంతో దుఃఖాన్ని కలిగించే విధంగా చేస్తున్నందున సదస్సును నిర్వహించారు. వీడీసీ కమిటీలు హద్దులు దాటి చర్యలు చేపడతే చట్టం తన పని అది చేస్తూ వెళ్తుందన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, వీడీసీ లు ఏ రాజ్యాంగం ద్వారా వారు వేధించే హక్కులు ఉనాయి, ఏ ఆర్టికల్ లో ఉనాయి, వారు ఇలా బహిష్కరించవచ్చు అని ప్రశ్నిస్తూ బడుగు బలహీన వర్గాలకు మాత్రమేనా ఈ బహిష్కరణలు, వీడీసీలు అంటే ఇతర ప్రజలు సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని తెలియపరిచారు.

### వీడీసీలలో ఇప్పటికైనా మార్పు రావాలి.. జిల్లా జడ్జి జి.వి.ఎన్. భరత లక్ష్మి

గ్రామ అభివృద్ధి కమిటీలలో ఇప్పటికైనా మారాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భారత లక్ష్మి ఆదేశించారు. అదే విధంగా జిల్లా పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య వీడీసీ సభ్యులకు వారు చేసే అక్రమాలను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. లేదా మీ కుటుంబాల నుంచి ఉద్యోగ రీత్యా పొరుగు దేశాలకు వెళ్లడానికి అనుమతులు ఇవ్వకుండా పాస్ పోర్టు లను రద్దు చేస్తామని, అనేక రకాల చర్యలు తీసుకుంటూ కేసులు కూడా తప్పవని తెలిపారు. వీడీసీ లు అంటే మంచిని గ్రహించి గ్రామ అభివృద్ధి కోసం పనులు చేయాలి కానీ అందులో ఉన్న చెడును ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు చేయరాదు అని చెప్పారు. ఏది ఏమైనా ఇక నుంచి వీడీసీ లపై ఎలాంటి వివాదాలైన కేసులైన మా వద్దకు వేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాగే మహిళలు కూడా వీడీసీ ల అధ్యక్షతను వహించి మంచి కోసం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. చివరిగా కోరుతూ అందరికి చట్టాలు అవగాహన ఉండాలని తెలియజేశారు. జిల్లా జడ్జి, పోలీస్ కమీషనర్ ముందుగా ఎస్సీ మాల సంఘం, గౌడ్ సంఘముల గ్రామ అభివృద్ధి కమిటీల వల్ల బహిష్కరింపబడిన వారిని కలిసి వారి సమస్యలను విని బాధలను అర్థం చేసుకొని సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిజామాబాద్, జ్యూడిషియల్ ఆఫీసర్ ఆర్మూర్ జి. ఉదయ్ భాస్కరరావు, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్ రెడ్డి, ఆర్మూర్ ఏసిపి వెంకట్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్మూర్ వివేకానంద రెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## పోలీస్ సబ్ కంట్రోల్లు పునరుద్ధరణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### ప్రధాన జంక్షన్ లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ఐ ) టెక్నాలజీతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీస్ సబ్ కంట్రోల్ లు పునరుద్ధరణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నగరంలోని ప్రధాన జంక్షన్లు "పోలీస్ సబ్ కంట్రోల్స్" అభివృద్ధి కోసం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కంట్రోల్స్ ఆర్టీసీ బస్టాండ్, బోధన్ బస్టాండ్, అర్సపల్లి చౌరస్తా, చార్ బై పెట్రోల్ బంక్, వీక్లీ మార్కెట్, కంటేశ్వర్ చౌరస్తా, టీ జంక్షన్ తదితర ప్రాంతాలను వాటిని పునరుద్ధరణ చేసి వాటిని త్వరితగతిన వాడకంలోకి తీసుకురావడానికి తీసుకోవలసిన ప్రత్యేకమైన చర్యల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ జంక్షన్ లలో అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ఐ ) టెక్నాలజీలతో గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ట్రాఫిక్ వాయిలేషన్ పై తగు చర్యల గురించి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన ప్రధానమైన జంక్షన్ లలో, కొత్త ట్రాఫిక్ సిగ్నల్ లను జీబ్రా లైన్లను, స్టాఫ్ లైన్స్ ను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ, హనుమాన్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేశారు. వివిధ జంక్షన్ లలో అవసరమైన చోట వెంటనే ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు కోసం ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ పి. ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ( వెల్ఫేర్) తిరుపతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ నివాసితులకు సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలో నిర్మితమైన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను ఇప్పటి వరకు అధికారికంగా కేటాయించకపోవడంతో, అక్కడ తాత్కాలికంగా నివసిస్తున్న ప్రజలకు ఎమ్మార్వో సునీత సూచనలు చేశారు. గత వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా ఇళ్లలోకి వరద నీరు చేరిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని... వచ్చే రోజుల్లో ప్రాణహానీ లేదా ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు, ఇళ్లను తాత్కాలికంగా ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలంటూ ఆమె సూచించారు. ఎమ్మార్వోతో పాటు రెవెన్యూ సిబ్బంది పరిశీలన నిర్వహించి, నివాసితులతో మాట్లాడారు. అవసరమైన ప్రతిస్పందన ఇవ్వాలని అధికారులు కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999